సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 16, అక్టోబర్ 2024 పేజీలు - 8

# మూసికి తగ్గిన వరద

## గేట్లు మూసివేత



నకిరేకల్, మేజర్‌న్యూస్ : మూసి ప్రాజెక్ట్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు తగ్గుముఖం పట్టడంతో సోమవారం ప్రాజెక్టు అధికారులు దిగువకు నీటివిడుదల పూర్తిగా నిలిపివేశారు. హైదరాబాదు నగరంతో పాటు మూసి ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మూసి ప్రాజెక్టుకు సోమవారం కేవలం 994 క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసి ప్రాజెక్టులో సాయంత్రం వరకు నీటిమట్టం 644.50 ఉందని ప్రాజెక్టు అధికారి ఉదయ్ తెలియజేశారు.

# నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




నల్గొండ జిల్లా కలెక్టర్

నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి యస్.ఐలను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్మునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవి, దొడ్డువి

# ఒడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి



నల్గొండ జిల్లా కలెక్టర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. రైతులు సైతం సన్న వడ్లు, దొడ్డు వడ్లను వేరు వేరుగా కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని కోరారు. మంగళ వారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి చౌక ధర దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు ఇది వరకే ప్రకటించిందని, అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని, దీనివల్ల రైతులకు, కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రత్యేకించి రైతులకు లాభం చేకూర్చేందుకు సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్‌ను సైతం ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి 2320/ రూపాయలు, సాధారణ రకానికి 2300/- రూపాయలు క్వింటాలకు మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదని, సనధాన్యానికి మరో 500 రూపాయల బొనుస్‌ను అదనంగా ఇస్తున్నదని తెలిపారు. అందువల్ల ఎట్టి పరిస్థితులలో దొడ్డు ధాన్యాన్ని సన్నధాన్యాన్ని మిక్స్ చేయవద్దని చెప్పారు. సనాధాన్యంలో సైతం వెరైటీ వారిగా రైస్ మిల్లులకు పంపించి సన్నబియ్యాన్ని పొందినట్లయితే సన్న బియ్యం తినే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. రైతులు ప్రైవేటు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఇంకా నెలరోజుల పాటు వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎప్పుడు కొన్న ధాన్యం అప్పుడే మిల్లులకు పంపించే విధంగా లారీలు, హమాలీలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచాలని అన్నారు. తేమ శాతం 17 కన్నాతక్కువ ఉన్న వాటిని అదే రోజు సాయంత్రంలోగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే మిగతా 2లో

### ఈనెల 16 నుండి 19 వరకు

# సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



నల్గొండ జిల్లా కలెక్టర్

ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించనున్న సయ్యద్ లతీప్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలపై మంగళవారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఉర్సు ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. 16న ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 17న గంధం ఊరేగింపు ఉంటుందని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా, శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులతో కోరారు. ఆర్డీవో డిఎస్పీలు ఉత్సవాలను పర్యవేక్షించాలని చెప్పారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట తాగునీరు, శానిటేషన్‌ను నల్గొండ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి మిషన్ భగీరథ ఎస్.ఈలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకుగాను సంబంధిత అధికారులు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, బ్యారికేడింగ్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. రాత్రి సమయంలో బందోబస్తుకు గార్డును ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ ను నియంత్రించడం జరుగుతుందని, సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఇన్చార్జి ఆర్డిఓ శ్రీదేవి, పలువురు జిల్లా అధికారులు డిఎస్పి శివరామిరెడ్డి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పోలీస్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

### గిరిజనుల ప్రత్యేక దైవమైన

# తుల్జా భవాని మాతాకు ప్రత్యేక పూజలు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



వివరాలు 2లో

సూర్య



# వరిలో బ్యాక్టీరియా ఎండకు తెగుళ్లు



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు సమస్య రైతుల్ని ఇబ్బందులకు గురిచేస్తుంది. వరిలో అధిక దిగుబడులు సాధించడానికి అధిక దిగుబడిని ఇచ్చే రకాలు ఎన్నుకొని, సరైన యాజమాన్యం చేసినప్పటికీ కొన్ని రకాల చీరపీడల వలన రైతులు నష్టపోవాక తప్పట్లేద. సాధారణంగా వరిలో ఆశించే సమస్యలలో మోగి పురుగు, కాండం తొలచు పురుగు, ఆకు చుట్ట పురుగు, సుడిదోమ, ఉల్లికోడు, కంకినల్లి ప్రధానమైన సమస్యలు. అయితే బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో సాధారణంగా వస్తుంది కానీ వాతావరణ మార్పుల వలన తెగులు అక్టోబర్లో వస్తుందని రైతులు వాపోతున్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలోని సింగారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సహాయ సంచాలకులు డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పాడి రైతులకు పశువులకు వచ్చే వ్యాధుల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి యం.చంద్రారెడ్డి, సహాయకులు అశోక్, గోపాలమిత్ర బాలకృష్ణ, రామచందర్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్‌కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి నుండి ధాన్యం కొన్నట్టు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, గతం కంటే 100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఒ, ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ హిందూ కళాశాలలో అధ్యాపకుల బృందం నిరసన



రామన్నపేట, మేజర్‌న్యూస్ : గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు వచ్చే స్కాలర్ షిప్ రాక కళాశాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక కళాశాల మేనేజ్మెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వేంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు డీగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు చేపట్టిన నిరవధిక బంద్‌లో బాగంగా మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ హీందూ కళాశాల అధ్యాపకుల బృందం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రయివేటు డీగ్రీ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు, అధ్యాపక బృందం, వి.దేవందర్ రావు, బండారు శ్రీదేవి, లింగస్వామి, సునీల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

***నేరేడుచర్ల :*** గత మూడు సంవత్సరాలగా ప్రైవేటు డిగ్రీ కళాశా లలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ ,పీజీ కళాశాలలు బంద్ లో భాగంగా మంగళవారం నేరేడుచర్ల పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాలలో రెండవ రోజు బంద్ పాటించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆర్టిఎఫ్ చెల్లించకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు.తప్పనిసరి పరిస్థితులలో జరుగుతున్న ఈ బంద్ కు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లింగారెడ్డి, శ్రీనివాస్ చారి, వెంకటేశ్వర్లు,సైదిరెడ్డి, ఆంజనేయులు, సతీష్ ప్రభాకర్,శ్రీధర్,నాగ ప్రసాద్, బాలకృష్ణ ,రేణుక,కావ్య తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)


కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.యస్.పి శివరాంరెడ్డి, చిట్యాల సి.ఐ నాగరాజు, నార్కట్‌పల్లి యస్.ఐ క్రాంతి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# గిరిజనుల ప్రత్యేక దైవమైన తుల్జా భవాని మాతాకు ప్రత్యేక పూజలు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గిరిజనుల ఆరాధ దైవమైన శ్రీ తుల్జా భవాని మాతా ఏడు గ్రామ దేవతలలో ఒకటైన శ్రీ తుల్జా భవాని మాత ప్రత్యేక పూజలలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం తుర్కపల్లి మండలం భీల్యా నాయక్ తండాలో తుల్జా భవాని మాత పండుగలో పాల్గొని దైవభక్తిగా కొలిచారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. తండాకు చెందిన ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోదు సుధాకర్ స్వగృహంలో తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాలా చైతన్య మహేందర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, ఓబిసి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, తహసిల్దార్ దేశ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు కోమండూరి ఫణీంద్ర ఆచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# ఉర్సు ఉత్సవం జరిపే హక్కు మాకే ఉంది

## సల్మాన్ ఖాద్రి

## 400ల సంవత్సరాలుగా మా వంశస్థులు ఉత్సవాలు జరుపుతున్నారు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలను జరిపే హక్కు తమకే ఉందని సయ్యద్ హజరత్ లతీఫుల్లాషా దర్గా ముతవల్లిలు సల్మాన్ ఖాద్రి, సమీవుల్లా ఖాద్రిలు తెలిపారు. మంగళవారం వారు దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలను వకుబోర్డ్ ఆ ధ్వర్యంలో చేస్తామంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కెరలు కొడుతున్నాయని అన్నారు. బోర్డు ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రకటన పంపలేదని నోటీసులు కూడా జారీ చేయలేదని అన్నారు. గత 400 సంవత్సరాల నుండి తమ పూర్వికులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. తమ వంశం ఆధ్వర్యంలో నిర్వహించే ఉరుసు ఉత్సవాలకు మంచి ఆదరణ ఇప్పటివరకు లభించిందని అన్నారు. తమను భయపెట్టడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా తమ ఆధ్వర్యంలో ఉరుసు ఉత్సవాలను నిర్వహించడానికి పోస్టర్లు ముదిరించినామని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. భక్తులంతా కూడా ముతవల్లిలా ఆధ్వర్యంలోనే ఉర్సు ఉత్సవాలు జరగాలని కోరుకుంటున్నారు. కానీ బోర్డు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరగాలని కోరుకోవడం లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దర్గా మూతవల్లీలు రషీద్ సాబ్, ఒబేదుల్లా ఖాద్రి లు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం లోని పార్కులు , గ్రేవ్ యార్డులు, కమ్యూనిటీ హాల్స్ పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను అభివృద్ధి పనులపై కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కోరారు. దీనికి అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మాధవరం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ చెన్నారెడ్డి, డిఈ గోవర్ధన్ , పాల్గొన్నారు.

## సమస్యలు తెలపండి.. పరిష్కరిస్తాం : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యలు తెలపండి.. పరిష్కరిస్తామని, ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకే పాదయాత్ర చేస్తున్నట్టు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సాయి నగర్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్, స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర చేశారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని చేయాలనీ డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ ప్రవీణ్, నాయకులు సంభాశివా రెడ్డి, జలగం చంద్రయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవతా విగ్రహాల ధ్వంసాన్ని ఖండిస్తూ... మౌలాలిలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**-ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత కొద్ది కాలంగా జంట నగరాలలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలపై ముష్కరులు చేస్తున్న దాడులను ఖండిస్తూ మంగళవారం మౌలాలి లో డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ నేతృత్వంలో బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని, ఓల్డ్ సఫిల్ గుడా చౌరస్తా నుండి సంతోషిమాత చౌరస్తా వరకు బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్, మల్కాజిగిరి బిజెపి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... హిందూ దేవాలయాలలో విగ్రహాలకు రక్షణ కల్పించడంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని విమర్శించారు. ఇటీవల సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు మాట్లాడు తూ..అమ్మవారి విగ్రహాల మీద దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో డివిజన్ లోని హిందువులు అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మల్కాజిగిరి అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ పి. కిరణ్ మాట్లాడుతూ..పదే పదే ఇలాంటి ఘటనలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శులు శివగౌడ్, వెంకటేష్ నేత, ఓబీసీ నాయకులు మహేష్, మహిళా అధ్యక్షురాలు రాధాబాయి, అరుణ, సీనియర్ నాయకులు మురళి, కిరణ్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్, జగదీష్ యాదవ్, జహంగీర్,రమణ, రాము, ప్రసాద్ చౌదరి,సాయిబాబా, శాంతారావు,మహేష్, పవన్ గౌడ్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలు : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతిష్టాత్మక పథకాన్ని పక్కాగా అమలు చేయడం కోసం ఇందిరమ్మ కమిటీలను నియమించనుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గృహనిర్మాణ పథకం కింద, ప్లాట్లు కలిగి ఉన్న అర్హులైన పేద లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయబడుతుందని, అదే విధంగా భూమి లేని పేదలకు ఇళ్ల స్థలం మరియు రూ. 5 లక్షల సహాయం మంజూరు చేయబడుతుందని తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కమిటీల నియామకానికి వారంతంలోపు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ



కమిటీలకు మున్సిపల్ కార్పొరేషన్ లో ఆయా డివిజన్ కార్పొరేటర్ చైర్మన్‌గా, వార్డు అధికారి కన్వీనర్‌గా ఉంటారన్నారు. ఈ రెండు కమిటీల్లో స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు, కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే ముగ్గురిని సభ్యులుగా నియమించనున్నారని తెలిపారు. ఈ ముగ్గురిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున నియమించాలని సూచించారు. ఈ కమిటీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులని ఎంపిక చేస్తుందని, ఎవరైనా అనర్హులు ఎంపికై బిల్లులు తీసుకుంటే వారిపై ఫిర్యాదు చేసి, నిధులు రాబట్టే అధికారం వీరికి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, వెంకట రామయ్య, శ్రీరాములు, రవికిరణ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, ఎం.సుజాత, కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్, ఎస్ ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై ఆటో డ్రైవర్.. అత్యాచారం....

**గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు..**

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటు చేసుకుంది. తనపై జరిగిన అఘాయిత్యంపై పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. సోమవారం అర్ధరాత్రి రామచంద్రపురం వద్ద ఆటో ఎక్కినట్లు ఆమె తెలిపింది. అర్ధరాత్రి 2 : 30 గంటల సమయంలో మసీదుబండ ప్రాంతానికి చేరుకున్నాక తనపై అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. యువతి అమీర్‌పేటలోని ఓ నిర్మాణ సంస్థ కార్యాలయంలో పనిచేస్తుంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. సోమవారం రాత్రి అత్యాచారం చేశారని ఫిర్యాదు చేసిన యువతిని వైద్య పరీక్షల నిమిత్తం కొండాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలకు యువతి సహకరించడం లేదు. దీంతో పోలీసులు యువతికి వైద్యుల చేత కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నారు. అదేవిధంగా యువతి పొంతన లేని సమాధానాలు ఇస్తుండటంతో పోలీసులు అయోమయంలో పడ్డారు. దీంతో సాంకేతిక ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. యువతిని ఆటో డ్రైవర్ ఎక్కడ ఎక్కించుకున్నాడు, ఎటువైపు తీసుకెళ్లాడో తెలుసుకునేందుకు సీసీటీవీ ఫుటేజ్లను పరిశీలిస్తున్నారు.

## శక్తిగా అవతరించి సజ్జనులకు తోడ్పతుంది జగన్మాత : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట మేజర్ న్యూస్ :సమాజంలో ఎప్పుడూ మంచిచెడూ కలిసే ఉంటాయని, వాటి మధ్య జరిగే సంఘర్షణలో మంచి గెలవటానికి ప్రతీక విజయదశమి అని, అలా మంచి గెలవటానికి ఎప్పుడు ఏ శక్తి కావాలో ఆ శక్తిగా అవతరించి సజ్జనులకు తోడ్పతుంది జగన్మాత అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద ను శాలువాతో సత్కరించి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, ప్రజలందరికీ జీవితాల్లో కూడా చీకటి రోజులు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఆల్వాల్, అంబెడ్కర్ నగర్‌లో అబ్దుల్ కాలామ్ 93వ జయంతి వేడుకలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అను శాస్త్ర, క్షిపణి పితా మహుడు, మాజీ భారత రాష్ట్రపతి స్వర్గీయ ఎ. పి. జే. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి ని ఆల్వాల్ లోని అంబెద్కర్ నగర్ పాత ఆల్వాల్ లో అణగారిన ప్రజాహక్కుల పోరాటం సమితి, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షులు, దా. అంబెద్కర్ ఫౌండేషయిన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. ఎల్. యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లార్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రఘ్నుడు మార్గ నిర్దేశకుడు, ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడు, యువత భవిత కోసం పరి తపించిన మహా తపస్వి , క్షిపణి పితామహుడు, అయినా దా. ఎ. పి.జే. అబ్దుల్ కలామ్ తుది శ్వాస విడిచేంత వరకు భారత మాత సేవలో తరించిన మహనీయుడు అని కొనియాడారు.

## డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్




దేవరకొండ, మేజర్‌న్యూస్ : గత మూడేళ్ల నుండి ప్రభుత్వం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో నిరసనగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ,పీజీ కళాశాలలు సోమవారం నుంచి నిరవధిక బంద్ చేపట్టారు.దసరా సెలవుల అనంతరం సోమవారం తరగతులు ప్రారంభించాల్సి ఉండగా కళాశాలల యాజమాన్యాలు తెలంగాణ వ్యాప్తంగా నిరవధిక బంద్ చేయాలని నిర్ణయించగా జిల్లాలో అన్ని కళాశాలలు బంద్ పాటించాయి.రెండవ రోజు మంగళవారం దేవరకొండ పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాల ఎదుట యాజమాన్యం, అధ్యాపక బృందం నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా భవిత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ప్రభుత్వం రీయింబర్స్మెంట్‌లు విడుదల చేయకపోవడంతో అష్ట కష్టాలు పడుతున్నామని పేర్కొన్నారు. కళాశాల భవనాల అద్దెలు, కరెంటు బిల్లులు,అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నామని తెలిపారు.దీనివల్ల కళాశాలల నిర్వహణ కష్టతమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల మనుగడ కొనసాగించాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్,డైరెక్టర్లు పల్స మల్లేష్ గౌడ్,జెల్ల వెంకట్ గౌడ్, రాంబాబు అధ్యాపకులు, బెజవాడ శంకర్ గౌడ్,విజయ్ కుమార్,రాజశేఖర్, రమేష్, శివరామకృష్ణ, సుస్మిత, నిరోషా, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారిని శిరీష అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాధాన్యత పరంగా మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సీజన్ ప్రారంభానికి ముందే ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్ కు అనుకూలంగా గ్రామాలలో అగ్రికల్చర్, ఆర్టికల్చర్ ,ఇరిగేషన్ అన్ని డిపార్ట్మెంట్లను అనుసంధానం చేసుకొని నవంబర్ 20వ తారీకు లోపు 100% పనులు పనులను గుర్తించాలన్నారు. అనంతరం ఆకు పాముల గ్రామంలో గతంలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్లను పరిశీలించారు. మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాలికుంటు వ్యాధుల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, ఈసీ కళ్యాణ్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ద పాటించాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గర్భిణీలు ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ద పెట్టి నెలా నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పబ్లిక్ హెల్త్ నర్స్ రాములమ్మ అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 11వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు. చైత్ర ఫౌండేషన్ వారు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహర దాతలు చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ -జ్యోతి దంపతులు, అయ్యుష్ మెడికల్ ఆఫీసర్ వాసవి,సూపర్ వైజర్లు దయామణి, మరియా, ఎంఎల్‌హెచ్ పి.శ్వేత, లయన్ క్లబ్ ప్రతినిధులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ, దామెర్ల శ్రీనివాస్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## 8వ వార్డులో రోడ్డు సౌకర్యం కల్పించాలి

### రాపానిగిరి గ్రామస్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని మాల్ వీటినగర్ వడ్డెర బస్తీలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ ప్రజలు, రాపాని గిరి, ఆన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని మా కాలనీ కష్టాలు తీర్చాలని వారి కోరారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పశువైద్యాధికారి డాక్టర్‌ప్రసన్న



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని రైతులు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి. డాక్టర్ ప్రసన్న రైతులకు సూచించారు. పోలేపల్లి రాంనగర్, చింతపల్లి గ్రామాలలో పశువులకు గాలికుంటు నివారణ టీ కాలు వేయడం జరిగిందని ఆమె అన్నారు. పశు వైద్య సిబ్బంది శ్రీనివాసులు. విఎల్ఓ, మైత్రి సభ్యుడు నరేష్, హనుమంతు, కొరపాక. వెంకటేష్, రైతులు తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్ నందు సిసిఏ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ప్రారంభిస్తారని మాల్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ వేణు కుమార్ తెలిపారు. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : స్థానిక నేరేడుచర్ల మండలం కేంద్రంలోని వైకుంఠపురం రెవిన్యూ పరిధిలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన అంకిరెడ్డి పున్నమ్మ పొలాన్ని సందర్శించిన పిదప హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన వారికి పంట నష్టం కింద రైతులకు ఎకరాకు రూ.10 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలి అని మండలం లో అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది అని వడగండ్లవాన, అకాల వర్షాలతో పంటలు పోయి రైతులు బాధలో ఉంటే ఒక్క మంత్రి వారికి భరోసా ఇవ్వడం లేదు అని గత ఏడాది అకాల వర్షాల నేపథ్యంలో పంటలు దెబ్బతింటే సూర్యాపేట,వికారాబాద్, వరంగల్ జిల్లాలో పంటలు దెబ్బతింటే స్వయంగా కేసీఆర్ పర్యటించి ధైర్యం కల్పించారు అని అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లో పంట నష్టపోయిన రైతు మహిళ రైతు అంకిరెడ్డి పున్నమ్మ, బిఆర్ యస్ నాయకులు పిన్నపరెడ్డి మల్లారెడ్డి,జీలకర రామస్వామి రైతులు నూకల సత్యనారాయణ రెడ్డి అంకిరెడ్డి సోమయ్య, సైదులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ద పాటించాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గర్భిణీలు ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ద పెట్టి నెలా నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పబ్లిక్ హెల్త్ నర్స్ రాములమ్మ అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 11వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు. చైత్ర ఫౌండేషన్ వారు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహర దాతలు చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ -జ్యోతి దంపతులు, అయ్యుష్ మెడికల్ ఆఫీసర్ వాసవి,సూపర్ వైజర్లు దయామణి, మరియా, ఎంఎల్‌హెచ్ పి.శ్వేత, లయన్ క్లబ్ ప్రతినిధులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ, దామెర్ల శ్రీనివాస్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలు వేసేది అధికారులా.... రాజకీయ నాయకులా....?

- మునుగోడు మండలంలో కమిటీలలో రాజకీయ చిచ్చు పెట్టిన ద్వితీయ శ్రేణి కార్యకర్తలు
- కమిటీలలో అర్హులైన వారికి దక్కని స్థానం
- ద్వితీయ శ్రేణి కార్యకర్తల్లో చిచ్చు పెడుతున్న ఇందిరమ్మ కమిటీలు
- నచ్చిన వారికి ఒకలాగ నచ్చని వారికి ఒక లాగ
- మునుగోడు ఎంఎల్ఏకు మచ్చ తేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న ఇందిరమ్మ కమిటీలు అధికారులు వేస్తున్నారా లేక ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేస్తున్నారా అని అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. మంగళవారం సాయంత్రం వరకు ఇందిరమ్మ కమిటీల వివరాలను గ్రామాల వారీగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారి చేశారు. కానీ వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తూ అధికారులు రాజకీయ నాయకులకు అప్పజెప్పడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇందిరమ్మ కమిటీలను చూడాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ రాజకీయ నాయకులకు వదిలి వేశారని విశ్వసనియ సమాచారం. మునుగోడు మండల వ్యాప్తంగా గ్రామాల వారీగా అధికారులు వివరాలు సేకరించపోక ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ కార్యకర్తలకు అప్పచెప్పడంపై నాయకుల మధ్య చిచ్చుతూ రాజేసింది.కమిటీల వివరాలను తీసుకొని మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ కార్యకర్తల మధ్యన కమిటీల గురుంచి వివాదం నెలకొన్నడం చర్చనీయాంశంగా మారింది.దీంతో ఇందిరమ్మ కమిటీల వ్యవహారం అబాసుల కావడం విశేషం.కొంత మంది కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు తనకి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించడం గమనార్హం.మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా గ్రామాలలో ఎక్కడ ఉన్నా ఏలాంటి సమస్య లేకుండా అర్హులైన వారికి కమిటీలలో స్థానం కల్పించాలని అధికారులకు నాయకులకు చేప్పిన కూడా వారి స్వార్థ రాజకీయాల కోసం కొంత మంది ద్వితీయ కార్యకర్తలు అర్హులైన వారిని పక్కన పెట్టడం పట్ల కొంత మంది తీవ్రంగా ఖండిస్తూన్నారు.ఎవరికి వారు యమున తీరే అన్న చందాగ వ్యవహరిస్తూ అధికారులను తప్పు దారి పట్టించడం మరో విశేషం.ఇకనైనా అధికారులు మరియు ఎంఎల్ఏ ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన వారికి కమిటీలో ప్రాధాన్యం కల్పించాలని మండల వాసులు కోరుకుంటున్నారు.

# పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యం

## బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్



మునుగోడు, మేజర్ న్యూస్ : బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యం అని బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, బిజెపి మండల పార్టీ ఉపాధ్య క్షులు చోల్లేటి బ్రహ్మ చారి, ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్య క్షులు పందుల యాదయ్య, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి స్వామి, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేలకంటి రమేష్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పెరమండ్ల రాము పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అల్వాల్ రెడ్డి ఆర్థిక సహాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని కొండూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్చానాయక్ దసరా రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాంగ్రెస్ నాయకులు కోడాల అల్వాల్ రెడ్డి స్పందించి మరణించిన బిచ్చా నాయక్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, ఈద కృష్ణ, ప్రదీప్ రెడ్డి, శ్రీశైలం, సురేష్, కొండల్, బాలు, పరమేష్ తదితరులు ఉన్నారు.

# సిపిఎం జెండా ప్రజలకు అండా

## పల్లేటి వెంకన్న సిపిఎం పార్టీలో చేరిక

## నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు





చివ్వెంల, మేజర్‌న్యూస్ : సిపిఎం జెండా పేద ప్రజలకు అండా ఆని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని వల్లభ పురం శాఖ మహ సభ భూషయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ మండల కార్యదర్శి పల్లేటి వెంకన్న ఆధ్వర్యంలో పది కుటుంబాలు మాతృ సంస్థ సిపిఎంలో చేరారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ సిపిఎం పార్టీ చేసే పోరాటాలకు ఆకర్షితులై పార్టీకి దూరమైన చాల మంది ఆత్మ విమర్శ చేసుకొని తిరిగి మాతృ సంస్థ సిపిఎంలో చేరడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య పోరాటం కాలం నుండి తెలంగాణా సాయుధ పోరాట కాలం వరకు కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేసిన చరిత్రకు ఎర్రజెండా కు ఉందన్నారు. పాలక బూర్జువా పార్టీలు అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలకు భ్రమలు కల్పించి ఆ తర్వాత వాగ్దానాలు మరిచి పోయిన పరిస్థితి ఉంటుందన్నారు. ప్రజలకు భూమి పంచాలి, విద్య, వైద్య ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలంటే బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, పేదరికం అదుపు చేయలేని పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఈ నెల 17 నుండి సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ధరల పెరుగుదల పై సిపిఎం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలందరూ పాల్గొనాలని నెమ్మాది పిలుపు ఇచ్చారు. అనంతరం వల్లభ పురం గ్రామ శాఖ కార్యదర్శిగా నాశ బోయిన భూషయ్యను ఏక గ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్, సోమయ్య, అబ్రహం, నాగయ్య, రాములు, తీర్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ కమిటీలు అఖిలపక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి

## సిపిఎం దామరచర్ల



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహ పథకాల కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు పంపిణీ చేయాలని కార్యక్రమం జరుగుతుంది. ఇట్టి విషయంలో గ్రామాలలో మండలాలలో కమిటీలు వేస్తున్న సమయంలో అఖిలపక్ష నాయకులను కలుపుకొని సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతూ వినోద్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయంగా కమిటీలు వేసినప్పుడు మాత్రమే అర్హులైన పేదలకు ఇల్లు లేని వారికి యదార్థంగా వాస్తవంగా వారికి లబ్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు. కమిటీలు కూడా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ విధంగా కమిటీలు వేయని పరిస్థితిలో ఏకపక్ష కమిటీల ద్వారా పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు అన్నారు.ఇప్పటివరకు వేసిన కమిటీలు ఏకపక్ష కమిటీలు కాబట్టి వాటిని వెంటనే రద్దుచేసి అఖిలపక్ష ఆధ్వర్యంలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. లేనిపక్షంలో పథకం అందని అర్హులైన పేదలను సమీకరించి మండల కేంద్రంలో ధర్నాలు రాస్తారోకోలు ఉద్యమ కార్యచరణల నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, ఎర్ర నాయక్, దయానంద్ పాల్గొన్నారు.

# డిసీయల్ కాంట్రాక్టు కార్మికులకు పని దినాలు పెంచాలి : సిపిఎం

పాలకవీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని మహంకాళిగూడెంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ నన్నె పంగ నరేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరయ్యి డీసీఎల్ కాంట్రాక్టు కార్మికులకు పని దినాలను పెంచాలి. మహంకాళి గూడెం శాఖ మహాసభలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మహంకాళి గూడెం గ్రామం నుండి పనిచేస్తున్న డీసీఎల్ కాంట్రాక్టు కార్మికులకు పని దినాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ఖనిజ సంపదతో సిమెంటు ఉత్పత్తిని చేస్తూ ఈ ప్రాంత గ్రామమైన చుట్టుపక్కల గ్రామాలకు కాంట్రాక్టు కార్మికులకు పని దినాలు తగ్గించటం చాలా దారుణమని ఆయన అన్నారు. ఈ ప్రాంత వాసులు డీసీఎల్ అభివృద్ధి కోసం అనేక త్యాగాలు చేశారని వ్యాపారం తగ్గిందని ఎగుమతి లేదని కాంట్రాక్ట్ కార్మికులకు పని దినాలు తగ్గించటం దారుణం అని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ విధానాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు బ్రతుకు భారమై జీవిస్తున్న వేళ కార్మికుల జీవన విధానం చాలా ఇబ్బందిగా ఉందని వారికి పని దినాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు యాజమాన్యం మా విజ్ఞప్తిని పట్టించుకోకపోతే కార్మికుల పక్షాన సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం మహంకాళి గూడెం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా నన్నెపంగా రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తోపాటు మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ మరియు గ్రామ నాయకులు మన్నెపంగా రమేష్ ఇంద్రవెల్లి మనోజ్ నన్నె పొంగు నరేందర్ ఉప్పతల గౌతం నందిపాటి నవదీప్ ఉబ్బపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సిమెంట్ పరిశ్రమ ఏర్పడితే ప్రజల ప్రాణాలకు ముప్పు

## ప్రతిఘటించకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకం

## ఎన్.ఇ.టి ప్రొఫెసర్ రామచంద్రయ్య





రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంటు కాలుష్య పరిశ్రమకు రామన్నపేట మండల ప్రాంత ప్రజలు బలికావద్దని, నేషనల్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్రాంత ఆచార్యులు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన ఆదాని గ్రూపు అంబుజా సిమెంటు పరిశ్రమలు వ్యతిరేకిస్తూ,. మంగళవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో అఖిలపక్ష పార్టీలు పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దుమ్ము, దూలీతో పరిసరాలను ప్రభావితం చేస్తూ వాయు, శబ్ద, జల కాలుష్యం చేసి ప్రజా జీవన వ్యవస్థను స్తంభింపజేసే సిమెంటు కాలుష్య పరిశ్రమను ముందుగానే పసిగట్టి రాజకీయాల కతీతంగా పోరాడాలని ఆయన అన్నారు. సిమెంట్ లో కలిపే రసాయనాల మూలంగా ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని. పరిశ్రమ ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని ప్రచారం అశాస్త్రీయం మండల ప్రాంత గ్రామాల అభివృద్ధి తిరోగమనంలో ఉంటుందని, పచ్చని పంటల్లో మంటలు పెట్టి భూముల ధరలు తగ్గించే కుట్రకు బలి కావద్దని అంబుజా సిమెంటు పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థ రసాయనాలైన జిప్సం, స్లాగ్, క్లింకేర్,బొగ్గు, సల్ఫర్, దయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ప్రతిరోజు గాలిలో కలవడంతో ప్రాణాంతక ఊపిరితిత్తులు శ్వాసకోశ వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నదని. చర్మ రోగాలు, గర్భస్రావాలు, చిన్నపిల్లలు ఎదుగుదల లేకపోవడం, కంటి చూపు మందగించడం ,అంగవైకల్యం వంటి వ్యాధులు ప్రబలుతాయి పశు సంపద అయిన గొర్రెలు, మేకలు ,చాపలు మరియు తాటికల్లు పశుగ్రాసం నీరు కలుషితమై గ్రామీణ వృత్తులు దెబ్బతినే ప్రమాదం ఉందని, ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ముక్తకంఠంగా పోరాడి భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలని, ఎన్.ఈ.టి. రామచంద్రయ్య పిలుపునిచ్చారు.

***ప్రతిఘటించకపోతే భవిష్యత్తు లేదు పట్టణ ప్రాంత అభివృద్ధి రాష్ట్ర కార్యదర్శి డీ.జి నరసింహారావు***

ఆదానికి కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై ఉద్యమించకుంటే భవిష్యత్ తరాల ప్రశ్నార్థకంగా మారుతాయాని పట్టణ ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి నరసింహారావు అన్నారు. సిమెంట్ పరిశ్రమలు నెలకొల్పిన ప్రాంతాల్లో పరిసర గ్రామాలు ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని ప్రజలు పోరాడకుండా నిర్బంధాలు మోపుతున్నారని దేశాన్ని ప్రభావితం చేసే పెట్టుబడిదారుడు గ్రామీణ ప్రాంతాల్లో చొరబడి విస్తృతపరచుకొని గ్రామాలను స్మశానాలుగా మార్చే ప్రమాదం ఉందని, డి.జి. నరసింహారావు అన్నారు.

***ప్రజాభిప్రాయ సేకరణ రోజున వేలాదిగా ప్రజలు తరలాలని అఖిలపక్షం పిలుపు***

23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు జరగకుండా పరిశ్రమ ఏర్పాటు చెయకుండా అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీలు ఐక్యంగా ప్రజలను తరలించాలని తీర్మానించారు. దశలవారీగా పోరాట కార్యాచరణను రూపొందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జల్లెల పెంటయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వేంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, నంద్యాల బిక్షం రెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహన్, ఎండి జమీర్ధోన్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, కదారి స్వామి, సాల్వేరు అశోక్, ఎస్.కే.చాంద్, బిజేపీ మండల అధ్యక్షులు, పల్లపు దుర్గయ్య, సిపిఎం మండల కార్యదర్శి బోడ్డపల్లి వేంకటేశం, కూరెళ్ళ నర్సింహా చారి, నాగటి ఉపేందర్, కందుల హనుమంతు, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, టిడిపి నాయకులు ఫజల్ బేగ్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, బీఎస్పీ నాయకులు గూని రాజు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 ఏళ్ల ప్రయాణంలో సాధించిన విజయాలను తెలంగాణ రాష్ట్రంలోని ఈ10 సంవత్సరాలు కాలంలో సంఘం చేసిన కార్యక్రమాలను యాది చేసుకుంటూ భవిష్యత్తు తరాలకు బాటలు వేసేందుకు ఈనెల 18న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాట్లు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు అన్నారు. ఈసందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో కేజీకేఎస్ 67 వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతం గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ హజరు అవుతున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 1957 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం ఆవిర్భవించిందని చెట్టుపై హక్కు నౌకరు నామ రద్దు ఎక్స్‌గ్రేషియా పెన్షన్ తదితర హక్కులు పోరాడి సాధించుకున్నామని, బొమ్మగాని ధర్మాభిక్షం, ఎస్ ఆర్ దాట్ల దేశిని, చిన్న మల్లయ్య, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, పెరుమాళ్ళ జగనాదం, బోలగాని పుల్లయ్య లాంటి ఎందరో అమరవీరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సాధించామని. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామని గాజుల ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాండ్లపల్లి బాలరాజు, మండల కార్యదర్శిపులిబిక్షం, మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్, బాలగోని నరసింహ, అంతటి సత్తయ్య, బావండ్లపల్లి సత్యం, బోయపల్లి శ్రీశైలం, కూనూరు వెంకటేశం, భీమగాని యాదయ్య, ఆకిటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ ఆధ్వర్యంలో

# యువతీ యువకులకు కవితా రచన పోటీలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో డిగ్రీ, పిజి విద్యార్థులతో పాటు 25 సంవత్సరాల లోపు గల యువతీ యువకులకు కవితారచన పోటీ నిర్వహించడం జరుగుతుందని, ఆసంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యక్ష కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, డాక్టర్ మహమ్మద్ హసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. నేటి యువతరంలో సాహిత్య, సాంస్కృతిక విలువల్ని పెంపొందింపజేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సామాజిక పరిస్థితులు, మానవీయ విలువలు, స్నేహం వంటి అంశాల పైన రాసే కవితలకు ప్రాధాన్యం ఉంటుంది. కవితా రచన పోటీలో పాల్గొనేవారు తమ స్వీయ కవితల్ని ఈ నెల 20 లోపు 9848228004 మొబైల్ నెంబర్‌కు వాట్సప్ చేయగలరని. విజేతలైన వారికి నవంబర్ 3న నల్లగొండలో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందని, తండు కృష్ణ కౌండిన్య, కుకుడాల గోవర్ధన్, డాక్టర్ మహమ్మద్ హుసేన అన్నారు.

# మోడల్ స్కూల్లో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని వల్లాల మోడల్ స్కూల్లో గంటల ప్రాతిపదికన కెమిస్ట్రీ, ఫిజిక్స్ పోస్టులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన సబ్జెక్టులలో పీజీ,బీఈడీ పూర్తి చేసి అర్వత కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు ఈ నెల 18 వరకు స్వీకరిస్తామని తెలిపారు.

# బిఆర్‌యస్ సీనియర్ నాయకుడుకి సంతాపం తెలిపిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర ఉద్యమ నేత సయ్యద్ ఫరీదోద్దీన్ ఈ సాయంత్రం... మరణించారని తెలియచేయడానికి చింతిస్తున్నాము.. నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, ఫరీదోద్దిన్ మరణం పట్ల తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు అనేక ఉద్యమాలలో పాల్గొని క్రియాశీలకంగా వ్యవహరించారని.. వారి మరణం బి ఆర్ ఎస్ పార్టీకే కాకుండా.. తనకు వ్యక్తిగతంగా.తనకు తీవ్ర మైన లోటని.. తనతో అత్యంత సన్నిహితంగా ఉండేవారని, బి ఆర్ఎస్ పార్టీ.. పాల్గొన్న అన్ని ఎన్నికల్లోను పార్టీ కోసం ఆహారహరం కృషి చేశారని. ముఖ్యంగా మైనార్టీ వర్గాలను పార్టీ వైపు మొగ్గు చూపే విధంగా తీవ్రమైన కృషి సలిపారని.. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి అని... ఏనాడూ తనకోసం ఏదీ అడగనినిజాయితీ కలిగిన నాయకుడని అన్నారు... గత కొంత కాలంగా అనారోగ్యం ఉన్నా... కోలుకొని తిరిగి ప్రజా జీవితం లోకి వస్తారనుకున్నామని.. నిజాయితీ నిబద్ధత కలిగిన మంచి వ్యక్తి అని ఇప్పుడు ఈవిదంగా జరగడం.. తనను తీవ్రంగా కలిచి వేసిందని... వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నామని... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ, సానుభూతి ని, సంతాపాన్ని తెలియచేస్తున్నామని... తెలియచేసారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను.

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా : చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళ వారం మౌలాలి జవహర్ నగర్ లోని సాయిబాబా నివాసానికి వెళ్ళి,మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ..సాయిబాబా తొంబ్కె శాతం వికలాంగుడు అయినప్పటి కీ, కష్టపడి చదివి ఢిల్లీ యూనివర్శిటీలో ప్రొఫెసర్ గా పని చేశారని,ఇది ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు. మార్క్సిజం సిద్ధాంతాన్ని అమలు చేయుటకు జీవితాంతం పోరాటం చేశారని, వామపక్ష భావజాలాన్ని విస్తరింప చేసేందుకు పాటుపడ్డారని తెలిపారు. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువా త సాయిబాబా, వరవరరావు లాంటి వారంద రిపైన కుట్ర కేసులు, రాజద్రోహం కేసులు పెట్టి కొన్ని సంవత్సరాల పాటు జైల్లో బంధించారని ఆరోపించారు. సాయిబాబాను నిర్దోషిగా సుప్రీంకోర్టు ప్రకటించడమంటే, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని ఆన్నారు. ప్రజాస్వామ్య విలువలను నిలబె ట్టేందుకు, పౌరహక్కులను కాపాడేందుకు సాయిబాబా తన జీవితమంతా పోరాడారని కొనియాడారు. ఆయన నమ్మిన సిద్దాంతం ప్రపంచ వ్యాపితంగా విస్తరిస్తుందని, సాయి బాబా ఆశయాలు కొనసాగించేందుకు వామ పక్ష భావజాలం కలిగినవారందరూ ఒక వేదిక మీదకు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర,రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యప్రసాద్, శ్రీమాన్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు,రొయ్యల కృష్ణమూర్తి, మల్కాజిగిరి మండల కార్యదర్శి యాదయ్య, నర్సింహా రావు, అజీజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని, దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన ఎం.శ్రీనివాస్ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే, బాధితు డికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆయన చేత సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయించి రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, తన సహాయ నిధి ద్వారా అరవై వేలు మంజూరు చేశారు. మంగళవారం సంబంధిత రూ 60,000 చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన కార్యాలయంలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పేదలు సిఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని



నియమించానని తెలిపారు. అర్హులైన పేదలు తన కార్యాలయానికి వచ్చిదరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించా రు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల విజయ్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, సుకేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదు - మాస్టర్ చెఫ్ పోటీలలో స్పష్టీకరించిన నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదని,వంట చేయడం ఒక నైపుణ్యమని, స్త్రీ-పురుష భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అది అవసరమేనని వక్తలు స్పష్టీకరించారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్-లోని కుకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 'మాస్టర్ చెఫ్' పోటీలను ఆద్యంతం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. గీతం ఆతిథ్య విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పాకశాస్త్ర కళల గురించి అవగాహన పెంచడానికి, లింగ భేదం లేకుండా అందరూ వంటను ఒక నైపుణ్యంగా అలవరచుకోవడానికి ఉద్దేశించారు. విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మకత, సమష్టి కృషి, పాకశాస్త్ర నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీ ఒక వేదికగా తోడ్పడింది. గీతం పాకశాస్త్ర నిపుణుల మార్గదర్శనంలో, ఈ పోటీలలో పాల్గొన్న వారు కేవలం వంటకాల రుచిపై మాత్రమే కాకుండా, వారిలోని సృజనాత్మకత, పోషకాహార పరిజ్ఞానాలను కూడా



ప్రదర్శించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రధాన చెఫ్, ఆతిథ్య విభాగం సిబ్బంది తదితరులు ఉల్లాసభరితమైన, ఆకర్షణీయమైన వాతావరణాన్ని పెంపొందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు.

## అంకురా హాస్పిటల్ రీనల్ ట్యూబులర్ అసిడోసిస్‌తో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోసింది



హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్త్రీలు మరియు శిశు ఆరోగ్యంలో ప్రత్యేక సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకురా ఫర్ ఉమెన్ %డ% చిల్డ్రన్, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోయడం ద్వారా ఒక అద్భుతమైన ఘనతను సాధించింది. గొట్టపు అసిడోసిస్. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో నైపుణ్యం కలిగిన వైద్యులు రోగికి పెరిటోనియల్ డయాలసిస్ చేయించారు, తద్వారా రోగి యొక్క జీవితాన్ని నింపారు మరియు పిల్లల తల్లిదండ్రులలో ఆశను నింపారు.రోగిని అంకురా హాస్పిటల్‌కు తీసుకువచ్చినప్పుడు, పిల్లవాడు బహుళ అనారోగ్యాల కారణంగా తీవ్రమైన స్థితిలో ఉన్నాడు: వేగంగా శ్వాస తీసుకోవడం, తీవ్రమైన నిర్జలీకరణం, మూడు నుండి నాలుగు నెలల వరకు బరువు పెరగకపోవడం, పొటాషియం స్థాయిలు తక్కువగా ఉండటం మరియు శరీరంలో ఆమ్లం పెరగడం. అత్యవసర భావాన్ని గుర్తించిన అత్తాపూర్ అంకురా ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ ఖలీల్ ఖాన్ వెంటనే చిన్నారిని ఐసీయూలో చేర్చి వెంటిలేటర్‌పై ఉంచారు. క్లినికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా, శిశువు మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకుష్ కొమ్మవార్ మాట్లాడుతూ, "క్లినికల్ పరీక్ష ఫలితాల ఆధారంగా, రోగి మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారించాము. శిశువుకు మూత్రం మరియు మూత్రపిండాలు రావడంలో ఇబ్బంది ఉంది. రోగికి పెరిటోనియల్ డయాలసిస్ అనేది సాధారణంగా పని చేయడం లేదు, కాబట్టి ఈ ప్రక్రియ గురించి పిల్లల తల్లిదండ్రులతో చర్చించి, వారి ఆమోదం పొందిన తర్వాత, డాక్టర్ రవిదీప్ పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ మార్గదర్శకత్వంలో వైద్య బృందం అత్యంత సున్నితమైన మరియు కష్టతరమైన ప్రక్రియను నిర్వహించింది. అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుల మార్గదర్శకత్వంలో మరియు తల్లిదండ్రుల సహాయక ప్రమేయంతో అత్యాధునిక సదుపాయంలో అందించిన సమగ్ర సంరక్షణ ఫలితంగా శిశువు యొక్క జీవితాన్ని కాపాడుతుంది, బిడ్డ క్రమంగా మెరుగుపడింది, బరువు పెరిగింది. మరింత ఇంటరాక్టివ్, మరియు వయస్సు తగిన మైలురాళ్లను చేరుకుంది. చిన్నారిని విజయవంతంగా డిశ్చార్జి చేశారు.హైదరాబాద్‌లోని అంకురా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం ప్రకారం, "అంకురా హాస్పిటల్‌లో, ప్రాణాలను కాపాడటం మరియు మా రోగుల శ్రేయస్సును నిర్ధారించడం మా లక్ష్యం. రాష్ట్రాన్ని ఉపయోగించడంలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన వైద్యుల బృందం మా వద్ద ఉంది. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో అందించిన అపూర్వమైన సంరక్షణ మరియు నైపుణ్యానికి ఈ కేసు నిదర్శనంగా ఉంది. ముసలి రోగి అంకురా హాస్పిటల్‌లో ఖచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యంతో కూడిన జోక్యం మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, ఈ సందర్భంలో ఎటువంటి సమస్యలు లేకుండా డయాలసిస్ విజయవంతంగా నిర్వహించబడింది.

# పినాకిని కలాం పురస్కారాలు ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాసన మండలి చైర్మన్ సిరికొండ మధుసూధనాచారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.పురస్కార గ్రహీతలను అభినందించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మురళీమోహన్ రాజు ఆధ్వ ర్యం లో త్యాగరాయగానసభ లో డాక్టర్ఏ.పి.జె.అబ్దుల్ కలాంజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కవిసమ్మేళనం, సా%శీ%స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అవార్డు గ్రహీతలు డాక్టర్ నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, గజవెల్లి సత్యనారాయణ, డాక్టర్ ఎన్.విజయశ్రీ, బత్తిన నరసింహులు గౌడ్, వేమూరి అనంత రామకృష్ణ శర్మ, వేమూరి మంజుల, దొరికిన కుమార స్వామి, మాధురి లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వి.వి.మహేశ్వరరావు, ఎస్.రామచంద్ర రావు, బి.అరుణ జ్యోతి, మురళీమోహన్ రాజు, డాక్టర్ రాధా కుసుమ, వై.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంచల్ గూడలో సందర్శించిన మలక్‌పేట్ ఎమ్మెల్యే బల్లాల హైదరాబాద్ జిల్లా కలెక్టర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :చంచల్ గూడ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల తనిఖీలతోపాటు చంచల్ గూడ ఆవరణంలో నూతన ప్రాథమిక ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం మంగళవారం మలక్పేట్ ఎమ్మెల్యే బల్లాల తో పాటు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసి నూతన భవన ఏర్పాటు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ఈఈ, డిఈ, ప్రిన్సిపాల్, టీచర్స్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్లో గల సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఇంటర్నేషనల్ వైట్ కేన్ సేఫ్టీ డే - 2024 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో కలిసి పాల్గొన్న టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## అద్దె చెల్లించలేదని మైనార్టీ గురుకుల పాఠశాలకు

# తాళం వేసిన యజమాని





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఏడాదికాలంగా మైనార్టీ గురుకుల పాఠశాల భవనం అద్దె బకాయిలు చెల్లించనందుకు భవనం యొక్క యజమాని పాఠశాల భవనానికి మంగళవారం ఉదయం తాళం వేసుకున్నారు. సెలవులు ముగించుకొని పాఠశాల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రిన్సిపాల్ ఉమారెడ్డితో పాటు ఇతర సిబ్బందిని లోనికి వెళ్లనివ్వలేదు. దీంతో వారంతా పాఠశాల ముందు రోడ్డుపైనే ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఇంటి యజమాని బత్తుల లాలయ్య మాట్లాడుతూ గత 12 మాసాలుగా ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె బకాయిలు చెల్లించాలని పేర్కొంటూ రాష్ట్ర సంఘం ఆధ్వ ర్యంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి విసిగిపోవడంతో పాటు చివరకు భవనా లకు తాళాలు వేస్తున్నామని ఇదివరకు నోటీసులు ఇచ్చామని, అయినా ప్రభుత్వానికి స్పందన లేదన్నారు. బకాయిలు చెల్లించిన పిదపనే తాళాలు తీస్తామన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి..

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం నాగార్జున సాగర్ లో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ జానకి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకన్న మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మానిఫెస్టోకు సంబంధించి ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని మాటిచ్చారని, అందుకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టు బడాలని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసుల పాలైన ఉద్యమకారులను,గుర్తించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఆర్థికంగా చితికిపోయారని, ఎక్కడా కూడా జీవనోపాధి దొరకకా అనేక ఒడిదుడుకుల మధ్య వారి జీవితాన్ని సాగిస్తున్నారని,ఉద్యమ సమయంలో ఎఫ్ఐఆర్ లో లేని ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని, ఉద్యమకారుల న్యాయబద్ధమైన కోరికలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నల్లగొండ కో– ఆర్డినేటర్ అప్పల, నాగరాజు,జిల్లా ప్రధానకార్యదర్శి, లవి శెట్టి రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి రామకృష్ణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంకు దసరా శుభాకాంక్షలు

# తెలిపిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మంగళవారం హైదరాబాద్‌లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రైతులను ఇబ్బంది గురిచేయవద్దు

### ఎమ్మెల్యే వీరేశం

### అధికారులు ప్రజాప్రతినిధులు

### ఎప్పటికప్పుడు తనిఖీలు

### ధాన్యం కల్లాల వద్ద నిల్వ ఉండకుండా చూడాలి



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాహడ్, కొత్తపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే శవేముల వీరేశం. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్లాల వద్ద నిల్వ ఉండకుండా వరి ధాన్యం వెంటనే కోనుగోలు చేయాలని ఆదేశిం చారనీ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలనీ అధికారులను ఆదేశిం చారు. అదేవిదంగా మద్దతు ధర ఏ గ్రేడ్ రకం రూ. 2320, బి గ్రేడ్ రకం ఐతే రూ. 2300, సన్న దాన్యాలకైతే రూ. 500 అధికంగా బోనస్ ఇవ్వడం జరుగుతుం దనీ తెలిపారు. కోనుగోలు సెంటర్‌లను ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు తనిఖీ చేస్తారు. ఎక్కడ ఏ సెంటర్‌లో కూడా రైతులను ఇబ్బందులు గురి కాకుండా చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు పిఏసిఎస్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

### ఏ.బోడ సునీల్ మాదిగ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై వ్యక్తిగత విమర్శ లు మానుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మాల మహానాడు ఏర్పాటు చేసిన మాల గర్జన సభలో మందకృష్ణ మా దిగ పై అన్నేపర్తి జ్ఞాన సుందర్ కాం గ్రెస్ నాయకుడిలా కాకుండా మాల మహానాడు అధ్యక్షుడిగా అవాకులు చెవాకులు పేలుతూ పిచ్చి పట్టిన కుక్కల మాట్లాడుతున్నాడని అన్నారు. మీ కులానికి అన్యాయం జరిగితే కూడా మందకృష్ణ మాదిగ అండగా ఉన్న విషయాన్ని మర్చిపోయవాని గుర్తు చేశారు. మాదిగల అభివృద్ధి కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి నేడు అనేక వర్గాల ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి చాలా ఫలితాలను సాధించిన ఉద్యమ యోధుడు మందకృష్ణ మాదిగ అలాంటి గొప్ప నాయకుడుపై విమర్శలు చేయడం తగదన్నారు. లేకుంటే మాదిగలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# పుష్కరిణి చెంతగల

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు కోమండూరి ఫణీంద్ర ఆచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# గుట్ట సీఐపై ఫిర్యాదు చేసిన మాజీ

# డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు యాదగిరిగుట్ట ఎస్‌ఎచ్‌ఓ రమేష్ బీఆర్ఎస్ కార్యకర్తను అక్రమంగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేసారంటూ యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కి ఫిర్యాదు చేసిన మాజీ డీసీసీబీ చెర్మెన్ బీఆర్ఎస్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి,స్థానిక బీఆర్ఎస్ నాయకులు యాదగిరిగుట్ట సీఐపై యాదగిరిగుట్ట ఏసీపికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి. ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫిర్యాదు. పోలీసులలో మార్పు రాకపోతే పోలీస్ స్టేషన్ ముందు పదివేల మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో ధర్నా చేస్తాం అని హెచ్చరించారు.

# గుట్ట సీఐపై ఫిర్యాదు చేసిన మాజీ

# డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు యాదగిరిగుట్ట ఎస్‌ఎచ్‌ఓ రమేష్ బీఆర్ఎస్ కార్యకర్తను అక్రమంగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేసారంటూ యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కి ఫిర్యాదు చేసిన మాజీ డీసీసీబీ చెర్మెన్ బీఆర్ఎస్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి,స్థానిక బీఆర్ఎస్ నాయకులు. యాదగిరిగుట్ట సీఐపై యాదగిరిగుట్ట ఏసీపికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి. ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫిర్యాదు. పోలీసులలో మార్పు రాకపోతే పోలీస్ స్టేషన్ ముందు పదివేల మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో ధర్నా చేస్తాం అని హెచ్చరించారు.